"హ

ల్లో...హల్లో..."

"హలో..."

"హల్లో... ఎవరు కావాలండీ. "

"మా బామ్మర్ది బంగారయ్య..." విసుగ్గా అన్నాడు రాజేష్.

"ఇది టెలిఫోన్ ఎక్స్ఛేంజండి..." అవతలి వైపు వ్యక్తి.

"మరి ఎవరు కావాలని అడుగుతా రెందుకూ, ఎ.ఇ. గారున్నారా"

"ఎ.ఇ. మాట్లాడుతున్నాను, మీకేం కావాలి?'

"అమ్మయ్య... అలాగడగండి. నా టెలిఫోను పని చెయ్యడం లేదు సార్" నీరసంగా అన్నాడు రాజేష్.

"అరెరె... ఎన్ని సంవత్సరాలబట్టి"

"రెండు సంవత్సరాల మూడు నెలల ఏడు రోజుల నుంచి పని చెయ్యడం లేదండీ... మాకు రెండు వ్యాపారాలుండేవి సార్. ఒక వ్యాపారం దివాలా తీసింది సార్-ఫోను లేక పోవడం మూలాన. రెండోది అంతంత మాత్రంగా వుంది సార్. మీరు త్వరగా ఏక్షన్ తీసుకోపోతే మా ఫ్యామిలీ చిప్ప చేతిలో పట్టుకుని ఎక్స్ఛేంజి దగ్గర నిలబడాలి సార్..." అంత వరకు దిగమింగిన కోపాన్ని వ్యక్తపరిచాడు రాజేష్.

"అంతంత మాట లెందుకు సార్. టాప ప్రయారిటీ మీ ఫోన్‌కే సార్... అతి త్వరలో మీ ఇంట్లో గంట మోగుతుంది. అదేనండి... టెలిఫోన్ బెల్. మీ కంప్లెయింట్ నోట్ చేసుకున్నాం..." వినయంగా చెప్పాడు ఎ.ఇ.

"ఇంత క్రితం రెండు వందల మూడుసార్లు నోటు చేసుకున్నారు గానీ, కంప్లెయింట్ నంబ రెంతండీ" కోపంగా అడిగాడు రాజేష్.

"ఆ... నంబరు... రెండు, ఆరు, తొమ్మిది, మూడు, ఆరు, ఏడు, ఎనిమిది, ఒకటి, నాలుగు, ఐదు, మూడు, ఏడు, ఆరు, రెండు"

"ఆగండి... పెన్నులో సిరా అయి పోయింది... పెన్సిలు తీసుకుంటాను చెప్పండి..." విసుగ్గా అడిగాడు రాజేష్.

"రెండు, మూడు, ఐదు, తొమ్మిది, ఎనిమిది..."

"అయితే టెలిఫోన్ ఎప్పుడు పని చేస్తుం దండీ..."

"అతి త్వరలో"

"అంటే..."

"మరో రెండు సంవత్సరాల రెండు నెలల లోపల... బైదిబై బిల్స్ రెగ్యులర్‌గా కడుతు న్నారా"


"అవునండీ... మొన్న కూడా పది వేలకు బిల్లొచ్చిందండి-రెండేళ్ళ బట్టి ఫోన్ పని చేయక పోయినా. బిల్లు మాత్రం పది, పదిహేను వేలకు వస్తుందండీ... మా ఖర్మ... జన్మ జన్మల పాపం వెంటాడుతూందని కడుతున్నామండి" "అయితే... తప్పకుండా మరో రెండుసంవత్సరాల లోపల మీ ఫోను పని చేస్తుంది... విష్ యు బెస్ట్ ఆఫ్ లక్..." ఎ.ఇ. టెలిఫోన్ పెట్టేశాడు.

ఒక పనైంది. తర్వాత పని మెట్రో వాటర్ బోర్డు పని ... మెల్లగా నీటి సరఫరా తాలూకు ఆఫీసులో కాలు పెట్టాడు. ఎంక్వయిరీ అని బోర్డు తగిలించిన చోట ఒక వ్యక్తి సగం కునుకులో వున్నాడు. అతని దగ్గరికి వెళ్ళి గట్టిగా పిలిచాడు. ఆదరా బాదరాగా కళ్ళు తెరిచి "ఎక్స్‌క్యూజ్ మి... ఏం కావాలండి... కంప్లయింటా" ఆవులిస్తూ అడిగాడు ఎంక్వైరీ క్లర్కు.

"అవును." ముక్తసరిగా చెప్పాడు రాజేష్.

'ఉండండి. కంప్యూటర్‌లో రికార్డు చేస్తాను" అంటూ కంప్యూటర్‌లో రాజేష్ తాలూకు వివరాలు ఫీడ్ చేశాడు.

"మా వీధిలో మిగతావాళ్ళకు నీళ్ళొస్తాయండి... వాళ్ళ దగ్గర ముష్టి ఎత్తుకుంటూ గడుపుతున్నాం. మా వాటర్ లైను పేలిపోయిం దని అరవై రెండు సార్లు...



# రెండువేల ఒకటిలో

ఊహాద్రష్టసాయి

''అసలు మీ కంప్లైయింట్ ఏమిటన్నార్'' అడిగాడు ఆ క్లర్కు.

''కుళాయిలో నీళ్ళు రావడం లేదండి...''

''అరెరె... ఇది మామూలు సమస్యే కదా... అయినా పాపం... ఎన్నాళ్ళ బట్టి రావడం లేదండీ...'' ఓదార్పుగా అడిగాడతను.

''తొమ్మిది నెలల రెండు వారాలైందండి. నీళ్ళు రావడం లేదు'' రాజేష్ చెప్పాడు.

''అరెరె... మరింత కాలం ఎలా గడుపు తున్నారు సార్ వాటర్ లేకుండా...''

"కంప్లయింట్ చేశాము. ఇప్పుడు నేరుగా వచ్చి రికార్డు చేసి పోదామని వచ్చాను'' గుక్క తిప్పుకోకుండా చెప్పాడు రాజేష్.

''షేమ్... ఫర్ ఎ డెవలపింగ్ నేషన్... చూడండి మీ కష్టం నాకు తెలుసు. ఒక సగటు మనిషి ఈ దేశంలో తొమ్మిది నెలల బట్టి...''

''కాదు సార్... తొమ్మిది నెలల రెండు వారాలు...'' గుర్తు చేశాడు రాజేష్.

''ఆ... అంత కాలం నుంచి కనీస నిత్యావస రాలకు తగ్గ నీరు కూడా లేకుండా ... ఛ...ఛ ఊహించడానికే బాధగా వుంది.''

''బాధపడకండి. నా కంప్లయింట్ నంబర్ చెప్పండి'' ఓపిక నశించిన రాజేష్ అన్నాడు.

''రాసుకోండి... ఆరు, ఆరు, ఆరు, ఆరు, తొమ్మిది, తొమ్మిది, ఎనిమిది, ఎనిమిది, ఎని మిది

☆☆☆☆☆☆☆ ☆☆☆☆☆☆☆

''నా ప్రియుడు వట్టి పిసినారి.''

''ఎల్లా?''

''తనకు ఏదైనా నేను ఖర్చుపెడితే, 'ఈ మొత్తాన్ని తర్వాత కట్నంలో తగ్గిస్తావా' అని అనుమానంగా అడుగుతాడు.''

—పి. విమల

☆☆☆☆☆☆☆☆☆☆☆☆☆☆

సార్'' అంటూ కంప్యూటర్‌లో ఆ నంబర్ రికార్డ్ చేశాడు.

''చాలా థాంక్స్ సర్. అవునూ... మా కంప్లయింట్ నంబర్ ప్రకారం మాకు సప్లై ఎప్పుడు రావచ్చండి...?'' కుతూహలంగా అడి గాడు రాజేష్.

''వచ్చేస్తుందండీ... వచ్చేస్తుంది. మరో ఆరు నెలలలోగా తప్పకుండా ''

రాజేష్ కళ్ళు తిరిగి పడిపోయాడు. వెంటనే అక్కడివాళ్ళు అతన్ని లేవనెత్తి ప్రథమ చికిత్స చేశారు. మరో గంటలో రాజేష్ మామూలు మనిషయ్యాడు. అతనికి సహాయం చేసిన వాళ్ళకు ధన్యవాదాలు చెప్పి సెలవు తీసుకుంటూండగా ఒక లేడీ క్లర్కు పెద్ద ప్యాకెట్ రాజేష్‌కు ఇచ్చింది.

ఆశ్చర్యంగా దానికేసి చూస్తూ ''ఏమి టండి...'' అన్నాడు.

ఆ అమ్మాయి చిరిపిగా నవ్వుతూ ''టాయ్ లెట్ పేపర్ రోల్స్... ఆరు నెలల దాకా నీళ్ళ సప్లైలేని ఇళ్ళకు, ప్రభుత్వం ఈ పేపర్ సప్లై చేస్తుందని ఇటీవలే ప్రకటించారు... సార్'' అంది.

''మంచిది'' అంటూ నవ్వాలో, ఏడ్వాలో తెలీక బయటపడ్డాడు రాజేష్.

అవతల ఎండ దంచేస్తూంది. తిన్నగా ఎదురు గుండా వున్న కియోస్క్ అనే కిళ్ళీ కొట్టులాంటి కూల్ డ్రింక్ షాప్ దగ్గరికి వెళ్ళాడు. సుమారు కిలోమీటరు పొడుగు క్యూ వుంద క్కడ. ఓర్పుతో ఆ క్యూ చివరకు వెళ్ళి నిల్చున్నాడు రాజేష్. నత్తనడక నడుస్తూ మరో రెండు గంటల తర్వాత కౌంటర్ దగ్గరికి చేరాడు.


'వాట్ డ్రింక్' అన్నాడు కొట్టతను.

'స్వీట్ సిప్ కోలా'' చెప్పాడు రాజేష్.

వెంటనే ఆ కొట్టతను చిన్న సైజు కంప్యూ టర్‌లో ఏదో రికార్డు చేసి, మరో మెషిన్‌లో ఒక బటన్ నొక్కాడు. ఆ మెషీన్ లోంచి ఒక టోకెన్ బయటపడింది. ఆ టోకెన్ రాజేష్ కిస్తూ ''మీరు ఎల్లుండి మధ్యాహ్నం మూడు గంటలకు మీ డ్రింక్ తీసుకోవచ్చు సార్'' అన్నాడు కొట్టతను.

''ఇప్పుడివ్వరా...'' అడిగాడు రాజేష్.

కొట్టతను వెక్కిరిస్తూ నవ్వుతూ... ''మీరీ దేశానికి

కొత్తగా వచ్చారా... ఏం సార్ జరుగుతున్నది ఇరవై-ఒకటవ శతాబ్దం. ఏ వస్తువూ అప్పటికప్పుడే దొరకదు సార్. ఇంకా నయం మీకు ఎల్లుండికే దొరుకుతూంది. మరో గంట తర్వాత వస్తే ఈ వారం అంతా బుక్ అయిపొయ్యేది'' అన్నాడు.

''నాలుకెండిపోయింది - ఓ గ్లాసు నీళ్ళి స్తారా'' అడిగాడు.

''ఓ.ఎస్. గ్లాసు పది రూపాయిలు'' అన్నాడు కొట్టతను.

మరోసారి మూర్ఛబోపోయి తమాయించు కుని 'వద్దని' కదిలాడు రాజేష్.

రాజేష్‌కు మతి పోయింది.

అసలేమిటిదంతా ...దేశం ఎటు పోతూంది.

ఇరవై ఒకటవ శతాబ్దంలో ... దేశం ముందంజ వేస్తూందన్న మాట... కంప్యూటర్లు ... కేల్క్యులేటర్లు ... మిషన్లు... మర యుగంలో మనిషి సమరం చేస్తున్నాడన్న మాట. అలా నడుస్తున్న రాజేష్‌కు చటుక్కున గుర్తుకొచ్చింది.

రేపు తన చెల్లెల్ని చూడడానికి పెళ్ళి వాళ్ళొస్తారని రెండడుగులు నడిచి ఆంధ్రా డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లో కాలుపెట్టాడు. క్షణా లలో తయారయ్యే ఫలహారాల తాలుకు పొడర్లు కొందామని కౌంటర్ దగ్గరికి వెళ్ళాడు.

అక్కడ ఒక అందమైన అమ్మాయి రాజేష్ చేతికి ఒక పేపరు, పెన్ను ఇచ్చి-అతనికి కావలసిన వస్తువులను, ఆ లిస్టులోని వస్తువుల పేర్ల దగ్గర మార్కు చేయమంది. ఎంత కావాలో అక్కడే మార్కు చెయ్యవచ్చు అంది. మరో అరగంట చర్చించిన తర్వాత ఆ లిస్ట్ ఎలా పూర్తిచెయ్యాలో తెలుసుకున్న రాజేష్ మరో అర్థ గంట తర్వాత లిస్ట్ పూర్తి చేసిచ్చాడు.

వెంటనే ఆ లిస్టును కంప్యూటర్‌లో ఫీడ్ చేసి ఒక బల్లు తీసి, మరో మిషన్‌లో పెట్టి, నాలుగైదు బటన్‌లు నొక్కి ఒక కార్డు తీసి రాజేష్ చేతికిచ్చి ''మీరు కోరిన వస్తువుల ధర మూడు వందల యాభై రూపాయిలు - ఎదురు గుండా వున్న బ్యాంక్‌లో ఈ డబ్బు కట్టి మళ్ళీ ఈ కార్డు తీసుకువచ్చి మాకు ఇవ్వండి. వారం రోజులలో ఈ వస్తువులు మీ ఇంటికి వస్తాయి. మేమే డెలివరీ చేస్తాం'! అంది ఆ అమ్మాయి.




''ఏమిటండీ ఈ తతంగం... అసలు వస్తువులు మాకు ఇవ్వడానికి వారం రోజులు ఎందుకండీ...'' కోపంగా అడిగాడు రాజేష్.

''భలేవారండీ...మీరు. మీరు కోరిన వస్తువులు మేము తీసి వాటి శాంపిల్స్‌ను పరీక్షించి ఐ.ఎస్.ఐ. స్టాండర్డ్స్ వున్నాయా అని పరిశోధించి, మార్కు చేసి పంపిస్తాం. అంతేకాదు ఆ వస్తువులతో బాటు రెండు రోజుల వరకు మీ జీవితాన్ని ఇన్స్యూర్ కూడా చేస్తాం. అంటే... గురువారం ఈ సామాన్లు మీ ఇంటికి వస్తే ఆదివారం ఉదయం దాకా మీకు ఆహార రీత్యా ఏ ప్రమాదం జరిగినా మా కంపెనీ మీకు యాభై వేల రూపాయిల నష్ట పరిహారం చెల్లిస్తుంది'' ధంకా వాయిస్తున్నట్టు చెప్పింది ఆ అమ్మాయి. ఈ మాటలు వింటున్న రాజేష్'ఇదేదో బాగుంది కానీ రేపటి కార్యక్రమం ఎలాగా...'అని ఆలోచిస్తూ బయటికి నడిచాడు బ్యాంకి కెళ్ళాలని. ఎలాగో అలాగ తంటాలు పడి మర్నాడు పెళ్ళిచూపులు జరిగాయి. అబ్బాయికి అమ్మాయి నచ్చింది. మిగిలిందల్లా 'టరమ్స్' మాత్రమే. అబ్బాయి తల్లి మామూలుగా అందరూ అడిగే వస్తువులనూ, రొక్కాన్నీ అడిగింది. కాసేపు ఆలోచించి తర్జన భర్జనలు జరిపి, కొంత అటూ ఇటూగా అబ్బాయి తల్లి అడిగినవాటికి ఒప్పేసుకున్నాడు రాజేష్. కానీ మళ్ళీ వెంటనే అబ్బాయి తల్లి కాసులమ్మ గారు రెండో లిస్టు



బయటికి తీసింది. రాజేష్‌కు మతిపోయింది. అయినా తమాయించుకుని ఆ లిస్ట్‌లోని టరమ్స్ చదివాడు. వెంటనే శోష వచ్చి పడిపోయాడు.

అతని మొహం మీద నీళ్ళు జల్లి సోడా తాగించి ఓదార్చి ఏమైందని అడిగారు కొందరు.

''కాకపోతే మరేమిటండీ! ఆవిడ అడిగిన వాటికి మొదటే ఒప్పుకున్నాను కదా! మళ్ళీ ఆ రెండో లిస్ట్ చూడండి.


అమ్మాయికి కాన్పు అపోలో హాస్పిటల్లో పోయించాలట.

పుట్టిన పాపను గొప్ప కాన్వెంటులో చదివించాలట. ఎల్.కె.జి.కి డొనేషన్ డబ్బును ఇప్పుడే పెళ్ళి సమయంలో డిపాజిట్‌గా ఇవ్వాలట. ఆసుపత్రి బుకింగ్ ఇప్పుడే చేసెయ్యాలట. అంతటితో ఆగితే బాగుంటుంది. ఇంకా అబ్బాయికీ అమ్మాయికీ పెళ్ళి కూడా కాలేదు. పుట్టబోయే బిడ్డకు ఎల్.కె.జి. సీటు వరకు వెళ్ళారు. అక్కడితో ఆపారా? లేదు అబ్బాయో అమ్మాయో బాగా చదివితే పెద్దయ్యాక మెడిసిన్ చదవడానికి చెల్లెండగ్గర్నుంచీ నెలకు రెండు మూడు వందలు రికరింగ్ డిపాజిట్ కట్టాలట. ఏమిటండీ ఈ కండిషన్స్?'' ఏడుపు మొహంతో అడిగాడు రాజేష్. అమ్మాయి తరఫువాళ్ళు ''ఇదన్యాయం'' అని కోరస్‌గా అరిచారు. అబ్బాయి తరఫువాళ్ళు ''ఎవరి కోసమండీ, రేపు ఆ భార్యా భర్తల భవిష్యత్తును దృష్టిలో వుంచుకుని అడిగారు. జరుగుతున్నది మన తాతల కాలం కాదండీ. కంప్యూటర్ల యుగం... రాకెట్ల యుగం. ప్రతిదానికీ పథకం వేసుకుని ఒక కార్యక్రమంలా సాగాలండీ జీవితం. అసలు పొద్దున్న ఎన్ని గంటల, ఎన్ని నిమిషాల, ఎన్ని సెకండ్లకి లేవాలి, లేచింతర్వాత ఎప్పుడు పళ్ళు తోముకోవాలి, ఎప్పుడు స్నానం చెయ్యాలి, ఏ రంగు దుస్తులు ధరించాలి అని ప్రతీది మెషిన్లు చెప్తాయి. అలాంటి కాలంలో మనం రేపటి గురించి కాదండీ ఆలోచించాల్సింది. ఇరవై సంవత్సరాల తర్వాత గురించి ఆలోచించాలి. అందుకే ఈ టరమ్స్'' అన్నారు.

మరోసారి బాగా ఆలోచించి ''మీరడిగిన వాటికి ఈ రోజు సమాధానం ఇవ్వడం కష్టం. మా అమ్మాయి జాతకాన్ని కంప్యూటర్లో మీ అబ్బాయి జాతకంతో బాటు ఫీడ్ చేసి రిజల్ట్ చూసుకుని విపులంగా ఉత్తరం రాస్తాను'' అన్నాడు రాజేష్. ఎదురు చూడని ఈ పరిణామానికి కొంత నసిగి అబ్బాయి తరఫువాళ్ళు వెళ్ళిపోయారు.

దిమ్మెక్కిన తలతో రాజేష్ సోఫాలో వాలిపోయాడు.

ఇంతలో ఫోను మోగింది. అది కేవలం భ్రమ. ఆ ఫోను అప్పడప్పుడే పని చేయదని పొద్దున్నే డిపార్ట్‌మెంట్ వాళ్ళు 'హామీ' ఇచ్చారు కూడా. మరి కొద్ది క్షణాల తర్వాత మోగింది కాలింగ్ బెల్. తన స్నేహితుడు సీతాపతి కంగారుగా వచ్చి ''కొంప మునిగిపోయింది గురూ'' అన్నాడు. ''అరెరె... ఎప్పుడూ... అయితే ఇప్పుడెక్కడుంటున్నావ్'' అడిగాడు రాజేష్.



"ఛీ... ఛీ... వేళాకోళానికి వేళ కాదు గురూ... మా నాయనమ్మ... పోయింది" అన్నాడు విచారంగా.
"కాశీకా? రామేశ్వరానికా? మళ్ళీ అడిగాడు రాజేష్.

"చంపేస్తాను జోకులేసావంటే... మా నాయినమ్మ చచ్చిపోయిందిరా..." అన్నాడు. "అరెరె! ఎప్పుడు..." అడిగాడు రాజేష్.

"మొన్న సాయంత్రం ఆరు గంటలకు" అన్నాడు సీతాపతి.

"మరింత లేటుగా చెప్తున్నావు..." ఆశ్చర్యంగా అడిగాడు రాజేష్.

"అంతా నా ఖర్మ గురూ... ఇంకా మా నాయినమ్మకు అంత్యక్రియలు జరపలేదు... ఆవిడ మృత దేహం రెండుసార్లు స్మశానానికి వెళ్ళి మళ్ళీ తిరిగి వచ్చింది గురూ..." అన్నాడు సీతాపతి. రాజేష్‌కు అర్థం కాలేదు. "కొంచెం వివరంగా చెప్పావు కాదు..." అడిగాడు రాజేష్.

"మా నాయినమ్మ మొన్న పోయిందిరా. తర్వాత జరగవలసిన తతంగమంతా జరిగింది. కాని బరియల్ గ్రౌండ్‌కు తీసుకువెళ్ళింతర్వాత గొడవ మొదలైంది"

"ఏమిటో"

"మా నాయినమ్మ అంత్యక్రియలకు అడ్వాన్సుగా బుకింగ్ చేశారా అని అన్నారు.

"అరెరె..."

"లేదన్నాను... వాళ్ళు మాత్రం ఎందుకైనా మంచిదని కంప్యూటర్లో ఆ తారీఖునాడు జరగవలసిన ఎలెక్ట్రిక్ క్రిమేషన్ లిస్ట్ చూసి 'తాయారమ్మ' పేరు లేదన్నారు.

☆☆☆☆☆ ☆☆☆☆☆

## తాగుడు-తూగుడు


"తాగుడు మానేసానన్నావుగా మరి ఎందుకిలా వూగిపోతున్నావ్?" త్రాగుబోతు రాధాకృష్ణమూర్తిని అడిగాడు శ్రీనివాసులు.

"త్రాగుడు నిజంగానే మానేశాను. కాని ఈ తూగుడ్నే మానలేక పోతున్నాను" పడిపోతూ చెప్పాడు రాధాకృష్ణమూర్తి.

—యస్వీ జోగారావు

☆☆☆☆☆☆☆☆☆☆☆☆☆☆

నా కోపం వచ్చింది. అంత్యక్రియలకు అడ్వాన్స్ బుకింగ్ ఎలాగయ్యా అని వాదించాను. కనీసం రెండు మూడు రోజులు అటో ఇటోగా రిజర్వ్ చెయ్యకూడదా అన్నారు వాళ్ళు. నాకు బొత్తిగా బోధపడలేదు. పైగా అంటారు కదా... చూడండి మనం కంప్యూటర్ల యుగం దాటిపోయాం. పుట్టుక చావు కూడా గణించ గలుగుతున్నాం. అందుకే వయసును బట్టి, ఆరోగ్యాన్ని బట్టి, ఆసుపత్రిలో చికిత్స చేయించగల వసతిని బట్టి ఎప్పుడు మనం చచ్చిపోతామో తెలుసుకోవడం కష్టం కాదు. అందుకే ఈ సమస్య. దేశంలో చచ్చిపోయే వాళ్ళ సంఖ్య పెరగడంతో స్మశానంలో ఏక కాలంలో శవ దహనాలు చెయ్యడం కష్టంగా వుంది. అందుకే ఎలెక్ట్రిక్ క్రిమేషన్ తెచ్చాం. కానీ దానికీ డిమాండ్ పెరిగింది. అందుకే అడ్వాన్స్ బుకింగ్ తెచ్చాం. మీరు బుక్



చెయ్యలేదు కనుక, ఎవరైనా బుక్ చేసినవాళ్ళు రాకపోతే మీకు ఆ అవకాశాన్ని కలిగిస్తాం అన్నారు వాళ్ళు" సీతాపతి అంగలార్చుతూ అన్నాడు.

"మరిప్పుడేం చెయ్యాలి మనం..." అడిగాడు

"ఎవరో రాంబాబట... నీ ఫ్లాట్స్‌లో మేడ మీద వున్నాడట. ఆయన పేరు ఈ రోజు బుకింగ్‌లో వుందని తెలిసిందిరా. ఆయన గానీ పోకపోతే... ఆయన పర్మిషన్ ఇస్తే మా నాయినమ్మ దహనకాండ జరుపుకో వచ్చట" అన్నాడు సీతాపతి.

రాజేష్‌కి మతిపోయింది. తీరా మేడ మీది ఫ్లాట్‌కి వెళితే రాంబాబుగారు ఎంచక్కా "పదహారేళ్ళ వయసు" సినిమా చూస్తూ కూర్చున్నారు. విషయమంతా చెప్పాడు రాజేష్. ఆయన అరగంట ఆలోచించి పర్మిషన్ లెటరిచ్చాడు. సీతాపతికి లాటరీ కొట్టినంత సంతోషం వచ్చింది. పదే పదే థాంక్స్ చెప్తూ వెళ్ళిపోయాడు.

ఛ... ఛ... ఏం బ్రతుకు... ఏం బ్రతుకు. తల్లి గర్భంలో వున్న శిశువు దశ దగ్గర్నుంచీ... చచ్చి బూడిదయ్యే వరకు ప్రతి జీవీ మెషిన్లతో పరుగులు సాధించే ఈ బ్రతుకులో వెతికి చూసినా 'సెంటిమెంట్' కనిపించదనిపించింది. మనిషి మేధస్సు మనిషిని కూడా 'మర'గా మార్చిందనిపించింది. రాబోయే శతాబ్దం... 'మానవత్వపు విలువలకు తిలోదకాలిస్తుందా' అనిపిస్తుంది. ☆


దీపావళి శుభాకాంక్షలు!

23, AMC కాంప్లెక్స్ ఫోన్: 61306

CHANDRA TV & VIDEO HOME


జైహింద్ టాకీస్ ఎదుట విజయవాడ-2

ఆథరైజ్డ్ డీలర్స్:

BPL-TV-VCR
THE BEST ON ALL COUNTS




The best Colour TV in Town



CORE 208 E 51 cm. Colour TV.

VIDEOCON

TEJA PUBS